W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
27-10-2025



# ఖమ్మంలో మోడల్ మిర్చి మార్కెట్



07

- 155 కోట్ల రూపాయలతో నిర్మాణం
- రైతుల పంట విక్రయానికి ఆధునిక వసతులు
- రెండు లక్షల బస్తాల సామర్థ్యం
- మంత్రి తుమ్మల స్వయంగా రూపకల్పన

ఖమ్మం మిర్చి మార్కెట్ ఇప్పుడు యావత్ తెలంగాణకు ఒక మోడల్ మార్కెట్‌గా నిలవబోతోంది. 1937లో వ్యవసాయ మార్కెట్ ప్రారంభం అయినప్పటి నుండి రైతులకోసం పంటల క్రయ-విక్రయ కేంద్రంగా నిలిచిన ఖమ్మం, 1967లో ప్రత్యేక మిర్చి మార్కెట్ ఏర్పాటుతో పండుగల వాతావరణంలో మారింది.



06

## నాణ్యతా లోపంతో సుందరీకరణ పనులు

దమ్మపేట పట్టణ కేంద్రంలో దాదాపుగా ఐదున్నర కోట్ల రూపాయలతో పట్టణ సుందరీకరణ పనులలో భాగంగా రోడ్డు డివైడర్ పనులు చేపట్టారు. మందలపల్లి నుండి దమ్మపేట చివరి వరకు సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేస్తున్నారు. ఆనాడు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పనులు ప్రారంభించారు. ఆదిలోనే హంసపాదు లా మందలపల్లి వద్ద నిర్మించిన డివైడర్ పనులలో కొంత మేరకు నాణ్యతా ప్రమాణాలు కరువయ్యాయని అక్కడి యువత అడ్డు కోవడంతో కొద్ది రోజులు పనులు నిలిచిపోయాయి.



04

## విద్యతోనే కాదు నైపుణ్యంతోనూ ఎదగాలి

### కలెక్టర్ జితేష్

స్వయం కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యం అని పిల్లలకు విద్య అందించడం ద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిలో విశేష మార్పు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. ఆదివారం బూర్గంపాడు మండలంలోని బండ్రుగొండ పంచాయతీ పరిధిలోని కోయగట్టు గొత్తికోయ గ్రామాన్ని ఆయన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి సందర్శించి గ్రామీణ ప్రజలతో ముచ్చటించి అభివృద్ధి చర్యలను సమీక్షించారు.



# మావోయిస్టుల లొంగుబాటు

## అడవుల నుంచి ప్రజా ప్రవంతి వైపు..

- ఆయుధాలతో 71 మంది శాంతి దిశలో అడుగులు
- ఇక బస్తర్‌లో మావోయిజం లేనట్లేనా

బస్తర్ అరణ్యాలు ఒకప్పుడు భయానికి, హింసకు, రక్తానికి ప్రతీ కలుగా నిలిచాయి. చతుర్దికుల మధ్య, గ్రామాలు భయ భ్రాంతి లో మూసుకుపోయి, ప్రజల జీవితాలు నిరంతర పీడనలో ఉండేవి. కానీ ఆదివారం చోటు చేసుకున్న ఘటన కొత్త చరిత్ర రాశింది. కాంకేర్, నారాయణ్‌పూర్ జిల్లాల నుంచి 71 మంది నక్సలైట్లు, వీరిలో కీలక నేతలు, డివిజన్ కమిటీ సభ్యులు, 13 మంది మహిళలు కూడా ఉన్నారు, ప్రభుత్వ పునరావాస పథకాన్ని అంగీకరించి ఆయుధాలతో లొంగిపోయారు.

ఖమ్మం బ్యూరో, మహా

### 61 మంది లొంగుబాటు

మాలోజుల వేణుగోపాల్ అలియాస్ సోను సహా 61 మంది మావోయిస్టులు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ముందు లొంగి తమ తుపాకులను సమర్పించడం, అలాగే తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న 208 మంది సహచరులతో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి ముందు లొంగిన ఘటనలతో కలిపి చూస్తే, ఈ లొంగుబాటు ఒక స్థిరత్వం మార్పు సూచిక. బస్తర్ అడవుల నుంచి పెద్ద ఎత్తున నాయకులు లొంగిపోవడం, మావోయిస్టుల క్రమాన్ని తిరగరాసిన ఘట్టం.



05

# పత్తి కొనుగోళ్లలో అవకతవకలు జరగొద్దు



**అశ్వాపురం .మహా:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట కొనుగోళ్లలో నిబద్ధత పాటించాలి. రైతు పండించిన ప్రతి గింజ రైతు చెమట చుక్క కష్టమని... కాంటలలో తేమ సాగుతో రైతులను మోసం చేస్తే సహించబోము. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంట ప్రభుత్వం గిట్టుబాటు ధర ఇస్తుందని రైతులు నష్టపోయే విధంగా ఎవరు వ్యవరించవద్దని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.అశ్వాపురం మండలంలోని నెల్లిపాక గ్రామంలో శ్రీ శ్రీరామ జిన్నింగ్ మిల్ లో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు.



## మిడ్‌డేమీల్ వర్కర్ల బిల్లులు విడుదల చేయాలి



**మణుగూరు, మహా:** మధ్యాహ్నా భోజన వర్కర్ల పెండింగ్ బిల్లులు వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివ రావు డిమాండ్ చేశారు. మణుగూరులోని శ్రామిక భవన్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యా హ్నం భోజనం వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శైలజ అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని తెలిపారు. నెలల తరబడి వేతనాలు, వంట బిల్లులు విడుదల కాకపోవడంతో వర్కర్లు కిరాణా దుకాణాల్లో అప్పులు చేసి సరుకులు తెచ్చుకొని పిల్లలకు భోజనం వండుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పెండింగ్‌లో ఉన్న జీతాలు, బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వంట చేసే సమయంలో పొగ కారణంగా కంటిచూపు, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వర్కర్లకు ఇన్సూరెన్స్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. లేకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సీఐటీయూ సీనియర్ నాయకుడు కొడిశాల రాములు మాట్లాడుతూ, 40 సంవత్సరాల తర్వాత సీఐటీయూ జిల్లా మహాసభలు మణుగూరులో జరుగుతున్నాయని, పట్టణ ప్రజలు, కార్మికులు అందరూ ఈ మహాసభలకు సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మధ్యాహ్నం భోజనం వర్కర్ నాయకురాలు డి రమాదేవి, ఎం.మునెమ్మ, కే.సరిత, సిహెచ్ విజయ, కృష్ణవేణి, లలిత, నాగరత్నం, మనీ, చంద్రమ్మ, పుష్ప, జి సీత తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ జీవనది లాంటిది



**వైరా, మహా:** వైరా పట్టణ బీఆర్ఎస్ పార్టీ 20 వార్డుల విస్తృత సమావేశం స్థానిక శ్రీనికేతన్ స్కూల్ ఆవరణంలో పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి అధ్యక్షతన జరిగింది. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ వ్యూహాలు, ప్రణాళికలపై ఈ సమావేశంలో నేతలు, ప్రజాప్రతినిధులు చర్చించారు. సీనియర్ నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, టెండర్ల రాజకీయాల్లో మునిగిపోయిందని విమర్శించారు. “రాష్ట్రం ఎటు పోతుందో తెలియని పరిస్థితి. ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టారు. ముఖ్యమంత్రి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు వరకు వాటాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రజా సమస్యలపై ఎవరూ దృష్టి పెట్టడం లేదు” అని అన్నారు. అదే సమయంలో, “ఎవరు పోయినా బీఆర్ఎస్ పార్టీకి నష్టం లేదు. బీఆర్ఎస్ పార్టీ జీవనది లాంటిది, అది ఎప్పటికీ ఎండిపోదు. ప్రజా ఆశీస్సులతో నీళ్లు ఎల్లప్పుడూ పారుతూనే ఉంటాయి. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ మరోసారి బలంగా నిలుస్తుంది” అని వారు నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా దిశా కమిటీ సభ్యులు, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున రావు, మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# చేతి వృత్తులకు చేయూతనిద్దాం

## స్వదేశీ వస్తువులే దేశాభివృద్ధికి మూలం

- చేనేత, వృత్తిదారుల ఉత్పత్తులు కొనడం దేశ సేవే
- బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి
- ఖమ్మం మేదర్ బజార్లో బిజెపి నేతల పర్యటన





**ఖమ్మం, మహా:** స్థానిక చేతివృత్తిదారులను ఆదుకోవడం ద్వారా స్వదేశీ ఆర్థిక వ్యవస్థకు బలం చేకూరుతుందని బిజెపి జాతీయ నాయకుడు, కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల కో ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన ఖమ్మం నగరంలోని మేదర బజార్ ప్రాంతాన్ని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తో కలసి సందర్శించి, చేతివృత్తిదారులు తయారు చేస్తున్న వెదురు ఉత్పత్తులను పరిశీలించారు. స్థానిక కళాకారులు కనికరపు విజయలక్ష్మి, నాగేశ్వరరావు తదితరులు తయారు చేసిన వెదురు బుట్టలు, అలంకార వస్తువులను స్వయంగా కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి అంటే కేవలం సాంకేతిక రంగం కాదు, ప్రతి వృత్తిదారుడి కృషి కూడా దేశ బలానికి మూలం. మనం చేతివృత్తిదారులు తయారు చేసిన వస్తువులు కొనుగోలు చేస్తే, వారికి ఆర్థిక చేయూత లభిస్తుంది. అంతేకాదు, దేశంలోని రూపాయి దేశంలోనే తిరుగుతుంది. ఇదే నిజమైన ఆత్మనిర్భర్ భారత్ మార్గం” అని తెలిపారు. ప్రధాని మోదీ పిలుపు మేరకు ప్రతి భారతీయుడు స్వదేశీ వస్తువులనే వినియోగించాలి. ఇతర దేశాల ఉత్పత్తులపై ఆధారపడితే బంగ్లాదేశ్, నేపాల్, ఫిలిప్పీన్స్, పాకిస్తాన్‌లలో కనిపిస్తున్న రాజకీయ ఆర్థిక అస్థిరత మన దేశాన్నీ తాకవచ్చు” అని హెచ్చరించారు. అదేవిధంగా ప్రపంచం అనిశ్చితి గుండా వెళుతున్న సమయంలో, మన వ్యాపారులు ‘మన దుకాణాలు స్వదేశీ వస్తువులకు మాత్రమే’ అని ప్రతిజ్ఞ చేయాలి. మన మార్కెట్‌లో అమ్మే ప్రతి వస్తువు భారతీయుని చెమటతో తయారవుతుందనే నమ్మకంతో ఉండాలి. ప్రతి పౌరుడు తనకుతానే ప్రశ్నించుకోవాలి – నేను కొన్న వస్తువు ఒక భారతీయుడు తయారు చేసిందా? ఆలోచన మారితేనే దేశం మారుతుంది” అని స్పష్టం చేశారు. చేనేత కార్మికులను కూడా ప్రస్తావిస్తూ, “చేనేత, మట్టి, వెదురు, దారాలు ఇవన్నీ మన దేశ ఆత్మను ప్రతిబింబించే చిహ్నాలు. పార్టీ కార్యకర్తలందరూ చేనేత వస్త్రాలు ధరించి, వాటి వినియోగాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి” అని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, కేంద్రం తీసుకుంటున్న ఆర్థిక సంస్కరణల దిశగా భారతదేశం ఇప్పటికే ప్రపంచంలో నాలుగో ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. త్వరలో మూడవ స్థానం కూడా సాధించగలమని నమ్మకం. అయితే, అది సాధ్యం కావాలంటే ప్రజలు, వ్యాపారులు, రాజకీయ నాయకులు అందరూ ‘స్వదేశీ’ పట్ల కట్టుబడి ఉండాలి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి డి. వాసుదేవరావు, ప్రధాన కార్యదర్శులు నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు, నాయకులు నున్న రవికుమార్, రంగా కిరణ్, గడిల నరేష్, పాలెపు రాము, ఏలూరి నాగేశ్వరరావు, రుద్ర ప్రదీప్, గుగ్గులోతు నాగేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తం

## ఇది ప్రజల గోస వినిపించని ప్రభుత్వం!

- ఇకనైనా కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరవాలి
- మంత్రుల మీద నియంత్రణ కోల్పోయిన ప్రభుత్వం
- ఖమ్మంలో కాంగ్రెస్ దాడుల సంస్కృతికి నాంది
- హామీల అమలుపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి
- మేం ఓట్లు చోరీ చేస్తే కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాదు
- మీడియా సమావేశంలో పొంగులేటి సుధాకర్ రెడ్డి ఫైర్

**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న అస్తవ్యస్త పాలనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్వస్తి చెప్పాలని బిజెపి జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో-ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రస్థాయిలో హితవు పలికారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇకనైనా కళ్లు తెరిచి, రాష్ట్ర ప్రజల 'గోస'పై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఖమ్మంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాంగ్రెస్ పాలకుల తీరుపై మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పరిపాలన మంత్రాలను అదుపులో ఉంచుకోవాలని, ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు కేవలం కాంట్రాక్టు పనుల కోసమే పదవులు అనుభవిస్తున్నారని, ప్రజలను పట్టించుకోవడం లేదని సుధాకర్ రెడ్డి ఆరోపించారు. మంత్రులు అధికారం శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. కోర్టుల ఆదేశాలను సైతం లెక్కచేయకుండా రేవంత్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని, ముఖ్యమంత్రికి మంత్రులపై అజమాయిషీ లేకపోవడం వారి పాలన తీరుకు నిదర్శనమని దుయ్యబట్టారు.

### దాడుల సంస్కృతిపై మండిపాటు

తెలంగాణలో ఎక్కడా లేని విధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు దాడుల సంస్కృతికి నాంది పలికారని పొంగులేటి సుధాకర్ రెడ్డి విమర్శించారు. సత్తుపల్లి పట్టణంలో బీసీ బంద్ సందర్భంగా బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడులకు పాల్పడి ప్రశాంత వాతావరణాన్ని అల్లకల్లోలం సృష్టించారని ఆయన ఆరోపించారు. ఈ దాడిలో గాయపడిన సత్తుపల్లి



మండల అధ్యక్షులు బానోతు విజయ్ ప్రస్తుతం ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. పోలీసులు దోషులపై కేసులు నమోదు చేయకుండా, కక్షపూరితంగా బిజెపి నాయకులపైనే కేసులు పెట్టడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

### హామీల అమలుపై శ్వేతపత్రం డిమాండ్

అధికారంలోకి వచ్చే ముందు ప్రజల్ని మభ్యపెట్టిన ఆరు గ్యారంటీల అమలు విషయంపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని చెబుతూ, అప్పులు చేస్తూ రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెడుతున్న సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నామని అన్నారు. అలాగే, గత పదేళ్ల పనులకు పైసా కూడా మంజూరు చేయని రాష్ట్ర ప్రభుత్వం, కేవలం 10 నెలల కాలంలో చేసిన పనులకు మాత్రం వెంటనే బిల్లులు మంజూరు చేయడం ఆశ్చర్యకరంగా ఉందని ఆయన విమర్శించారు.



### ఖమ్మం జిల్లా సమస్యలు..

ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కూడా ప్రస్తావించారు. జిల్లాలో రహదారుల పరిస్థితి దారుణంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా పాడయ్యాయని చెప్పారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సరైన వైద్యం, మందులు లేకపోవడం, మున్నేరు రిటైనింగ్ వాల్ బాధితులకు పరిహారం అందకపోవడం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అవకతవకలు, ఇసుక అక్రమ రవాణా, పంట నష్టపరిహారం, వరి బోనస్ బకాయిలు వంటి అనేక సమస్యలను ఆయన వివరించారు. సంక్షేమ హాస్టల్స్‌లో పారిశుద్ధ్యం లోపించడం, ప్రభుత్వ హామీలైన రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి అమలు కాకపోవడంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైరా కు చెందిన టీజేపీసీ వైరా మండల అధ్యక్షులు షేక్ పాషా బిజెపి పార్టీలో చేరగా పొంగులేటి సుధాకర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అంతకుముందు సుధాకర్ రెడ్డి నగరంలోని శ్రీ రక్ష హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బానోతు విజయని పరామర్శించారు, తర్వాత 57వ డివిజన్లోని కనమర్లపూడి ఉపేందర్ ఇంటి వద్ద మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, నాయకులు ఈవి రమేష్, నున్న రవికుమార్, దొంగల సత్యనారాయణ, రంగా కిరణ్గుత్తా వెంకటేశ్వరరావు, నంబూరి రామలింగేశ్వరరావు, నలగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావు, తదితరులు పాల్గొన్నారు.

### ఓట్ చోరీ ఆరోపణలు, అభివృద్ధి నిధులపై వివరణ

కాంగ్రెస్ నాయకులు చేస్తున్న 'ఓట్ చోరీ' ఆరోపణలను సుధాకర్ రెడ్డి తోసిపుచ్చారు. తాము ఓట్ చోరీ చేసి ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదని, బిజెపి అంటే నిబద్ధత అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రీన్‌ఫీల్డ్ హైవే కోసం కేంద్రం రూ. 4,600 కోట్లు, నాగ్‌పూర్-అమరావతి జాతీయ రహదారి కోసం రూ. 26 వేల కోట్లు కేటాయించిందని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా ఏమీ లేనప్పటికీ, స్థానిక నాయకులు ఆ నిధులు తమవే అని చెప్పుకోవడం అజ్ఞానం అన్నారు.



# విద్యతోనే కాదు నైపుణ్యంతోనూ ఎదగాలి

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం తన బాధ్యత: కలెక్టర్ జితేష్




**భద్రాద్రి బ్యూరో, మహా:** స్వయం కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యం అని పిల్లలకు విద్య అందించడం ద్వారా కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిలో విశేష మార్పు తీసుకురావచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. ఆదివారం బూర్గంపాడు మండలంలోని బండ్రుగొండ పంచాయతీ పరిధిలోని కోయగట్టు గొత్తికోయ గ్రామాన్ని ఆయన ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మతో కలిసి సందర్శించి గ్రామీణ ప్రజలతో ముచ్చటించి అభివృద్ధి చర్యలను సమీక్షించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రతీ చిన్న పనికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా స్వయం కృషితో ముందుకు సాగాలని గ్రామస్తులను ప్రోత్సహించారు. ఉదయం పూట ఖాళీ సమయాన్ని వినియోగించి వారు స్వయంగా ఇటుకలు తయారు చేసుకుని గ్రామంలో పాఠశాల భవనం నిర్మాణానికి ఉపయోగించుకోవాలని సూచించారు. అడవుల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అటవీ ప్రాంతంలో చెట్లు నరకకుండా ఉపాధి హామీ పథకం ద్వారా ప్రత్యామ్నాయ జీవనాధారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో గ్రామస్తులు చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, వెదురు సాగు వంటి ఉపాధి మార్గాలను ఎంచుకుని స్థిరమైన ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. భావి తరతరాల అభివృద్ధికి విద్యే పునాది అని పేర్కొంటూ గ్రామంలోని పిల్లలు చదువులో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. చదువుకున్న యువతకు ప్రభుత్వం అందించే స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలను ఉపయోగించుకుని స్వయం ఉపాధిని సాధించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి కలిగిన యువతను ఉపాధి అవకాశాలను కల్పించే బాధ్యతను తాను స్వయంగా తీసుకుంటాను అని కలెక్టర్ అన్నారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల చొరవతో పాటు అధికారుల కృషి కూడా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీఓ పోరండ్ల రంగా, ఆర్ఐ ప్రసాద్, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్, ఈసీలు రాజు, తిరుపతయ్య, గ్రామ కార్యదర్శులు నారాయణ, ప్రవీణ్ కుమార్, శంకర్, రాములు తదితర అధికారులు పాల్గొన్నారు.



## రన్ ఫర్ యూనిటీను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, మహా:** ఈ నెల 31 న చేపట్టనున్న రన్ ఫర్ యూనిటీ (ఐక్యతా పరుగు) ను విజయవవంతం చేయాలని బీజెపి జిల్లా నాయకులు రేగా సత్యనారాయణ కోరారు. మండలం లోని వివిధ గ్రామాలలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు... ప్రతీ పండుగ ను దేశ ఐక్యత ను బలపరిచే వేదికగా మార్చుకోవాలని సూచించారు. జీఎస్టీ మార్పులను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ నెల 31 న సర్దార్ వల్లాబాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని –కోరారు.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, కళ్యాణం నాగేశ్వరరావు, సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి, కొండా హర్ష, తేజావత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం లోని 36 గ్రామ పంచాయతీలలో జెండా ఆవిష్కరించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆదేశానుసారం గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెండావిష్కరించారు ఈ కార్యక్రమం రాబోయే రోజులలో గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బోడ బాలు నాయక్, వరప్రసాద్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు బాలకృష్ణ, అప్పారావు, తేజావత్ రవి నాయక్, లాలు, రామా, రేణుక, లక్పతి, రామ్ కుమార్, ప్రసాద్, హుస్సేన్, బాలు, బన్సీలాల్ పాల్గొన్నారు

## కేశ్వాపురం గ్రామస్థుల వనభోజనం ఉత్సాహంగా



**కూసుమంచి, మహా:** ఎంత దూరంగా ఉన్నా, మన ఊరు మనసులోనే ఉంటుందనే సత్యాన్ని మరోసారి చాటుతూ, హైదరాబాద్‌లో నివసిస్తున్న కేశ్వాపురం గ్రామస్థులు ఆదివారం కార్తీక మాస వనభోజనాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. నగరంలోని ఆదిభట్లలో పచ్చని చెట్ల నడుమ, గ్రామ వాతావరణాన్ని తలపించేలా ఆత్మీయంగా ఈ కార్యక్రమం జరిగింది. ఆటలు, పాటలు, సరదా పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలతో వేదిక కేరింతలతో మార్మోగింది. పిల్లల నవ్వులు, పెద్దల స్నేహపూర్వక సంభాషణలు, ఫోటో సెషన్‌లు, అందరూ కలసి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రతి ఒక్కరూ తమ ఊరి బంధాలను మళ్లీ గుర్తుచేసుకుంటూ, "ఇది మన ఊరి హృదయం ఇక్కడే కొట్టుకుంటుంది" అనిపించేలా గడిపారు. ఈ కార్యక్రమానికి రాలేకపోయిన వారు ఫోటోలు, వీడియోలు చూసి నిజంగానే కోల్పోయామని ఫీల్ అయ్యేలా వాతావరణం నెలకొంది. ఈ వనభోజనం కేవలం ఒక సమావేశం కాదు, ఊరి మనసులను మళ్లీ కలిపిన ఒక అనుభూతి అని ప్రతి ఒక్కరూ భావించారు. సంఘటనా వేదికగా నిలిచిన ఈ వనభోజనం కేశ్వాపురం వారందరికీ ఒక మధుర జ్ఞాపకంగా నిలిచింది. పాత బంధాలను కొత్త ఉత్సాహంతో మళ్లీ కలిపిన ఈ కార్యక్రమం, గ్రామాభివృద్ధికి ఒక కొత్త దిశ చూపిందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. గత ఏడాది మాదిరిగానే గ్రామానికి చెందిన ఆదిభట్ల మునిసిపల్ కమీషనర్ నల్లమల బాలకృష్ణ, శైలజ, గోపాలకృష్ణ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించి కార్యక్రమం విజయవంతంగా జరిగేలా చేశారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలి



**తిరుమలాయపాలెం,మహా:** జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పసలాది సత్యనారాయణ, నవెళ్ళ బాబు, బోడపట్ల సతీష్ అన్నారు. ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబలో ప్రెస్ క్లబ్ విలీనం సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు.అర్హులైన జర్నలిస్టులకు ప్రభూత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ పకడ్బందీగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలో పత్రిక విలేకరుల మధ్య ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని అందరూ స్నేహభావంతో ముందుకెళ్తామని అన్నారు. ప్రధానకార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన రెండు ప్రెస్ క్లబ్ ల సమావేశంలో విలేఖరులు పాల్గొన్నారు.

## నర్సాపురంలో బైక్ చోరీ

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి నర్సాపురం గ్రామంలో శనివారం అర్ధరాత్రి బైక్ చోరీ జరిగింది. నర్సాపురం కాలనీకి చెందిన బాధితుడు రెబ్బ శ్రీరామ్ తెలిపిన వివరాల ప్రకారం ప్రధాన రహదారి పక్కనే ఉన్న తన ఇంటి ముందు డ్యూక్ 200 సిసి, టీఎస్ 04 ఈ జెడ్ 3554 నెంబర్ గల బండిని పార్కు చేసి పడుకుంటే ఎవరు గుర్తుతెలియని వ్యక్తులు బైకును అపహరించినట్లు తెలిపాడు. మెలుకువ వచ్చిన వెంటనే బైకు పోయిందని గుర్తించి వెతుకుతూ కొమ్ముగూడెం నూతన పెట్రోల్ బంక్ వద్ద సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా అపహరించిన తన బైక్ లో ఆ బంకు నందు సుమారు రెండున్నర గంటల రాత్రి సమయంలో దొంగలు పెట్రోల్ కొట్టించుకున్నట్లు గుర్తించామన్నాడు. అనంతరం ఆదివారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారని తెలిపాడు.





మూడు ఫుల్‌లు - ఆరు క్వార్టర్‌లతో..

# విచ్చలవిడిగా బెల్టుషాపులు

## నిద్రావస్థలో అధికారులు.. చిన్నపిల్లలకు మద్యం విక్రయాలు

**దమ్మపేట, మహా :** మండల కేంద్రంలో మద్యం బెల్టు షాపులు విచ్చలవిడిగా వెలిశాయి. బజారుకొక బెల్టుషాపు తో మద్యం వ్యాపారం రోజుకి మూడు పూవులు ఆరుకాయలు లాగా దిన దిన అభివృద్ధి చెందుతుందని అనడం కంటే మూడు ఫుల్ లు ఆరు క్వార్టర్ లతో యధావిధిగా వృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎక్కడ చూసినా సరే..బడి ,గుడి అనే భేదం లేకుండా ఎక్కడ పడితే అక్కడ ఇష్టానుసారంగా బెల్టు దందాలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

### ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ....

ఆర్థికంగా తక్కువ సమయంలో ఉన్నత స్థితికి చేరుకోవాలంటే..బెల్టు షాపుల వ్యాపారం ఒకటే మార్గమని కొందరు ఈ వృత్తినే జీవనాధారం గా ఎంచుకొని జీవిస్తున్నారు. ఎదురు మాట్లాడిన వాడిపై అడ్డగోలుగా ప్రవర్తిస్తూ దౌర్జన్యం చేస్తున్నా రంటూ మండలంలో కొందరు ఆవేదన చెందుతున్నారు.

### బడి గుడి ..మాకు సంబంధం లేదు

బడైనా ,గుడైనా సరే మాకు ఎటువంటి అవరోధాలు లేవు. మద్యం అమ్మడం ఒక్కటే మా లక్ష్యం అంటూ రోజు రోజుకి దూకుడు పెంచుతున్నారు. ఇలాగే అధికారులు చూసీ చూడనట్లు గా వ్యవహరిస్తూ పోతే ,ఏదో రోజు నాటికి ప్రతి ఇంట్లో ఓ మద్యం దుకాణం తప్పనిసరిగా వెలిసే అవకాశాలు లేకపోలేదు. కొన్నిచోట్ల చిన్నపిల్లలతో కూడా మందు సరఫరా జరుపుతున్నారంటూ మహిళలు కన్నీరు పెడుతున్న ఘటనలు అనేకం ఉన్నాయి. ఇప్పటికైనా సంబందిత శాఖాధికారులు బెల్టు షాపులను నియంత్రించడంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

# మల్కారంలో విద్యుత్ లైన్ మ్యాన్ లేక రైతుల ఇక్కట్లు

**దమ్మపేట, మహా :** రైతులు ఆరుగాలం పంటలు వేసి వాటిని కంటికి రెప్పలా ,చిన్న పిల్లవాడితో సమానంగా పెంచుకుంటారు. ఆ క్రమంలో వాటికి అవసరమైన నీరు పుష్కలంగా అందించాల్సి ఉంటుంది. అందుకు అవసరమైన మోటార్ ద్వారా నీటి సౌకర్యం కల్పించడానికి తప్పనిసరిగా విద్యుత్ అవసరం ఉంది. అటువంటి విద్యుత్ ను సరఫరా చేయాలంటే సంబందిత విద్యుత్ శాఖాధికారులు శక్తివంచన లేకుండా తమ విధులను నిర్వహించాల్సి ఉంటుంది. కానీ మల్కారం సబ్ స్టేషన్ పరిదిలో లైన్ మ్యాన్ లేక పోవడంతో అక్కడి చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారు.పంటకు సరిపడా నీటిని అందజేయలేక ,మోటార్ లు పనిచేయకపోవడం వలన రైతుల పంటలు నాశనమయ్యే అవకాశం ఉందని రైతాంగం లబోదిబోమంటున్నారు. వెంటనే లైన్ మాన్ ను నియమించి విద్యుత్ శాఖాధికారులు తమ నిజాయితీ ని నిరూపించుకొని రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# అడవుల నుంచి ప్రజాస్రవంతి వైపు

## బస్తర్‌లో మావోయిస్టుల భారీ లొంగుబాటు

## ఆయుధాలతో 71 మంది శాంతి దిశలో అడుగులు

## ఇక బస్తర్‌లో మావోయిజం లేనట్లేనా

**ఖమ్మం బ్యూరో, మహా:** బస్తర్ అరణ్యాలు ఒకప్పుడు భయానికి, హింసకు, రక్తానికి ప్రతీకలుగా నిలిచాయి. చతుర్దికుల మధ్య, గ్రామాలు భయభ్రాంతిలో మూసుకుపోయి, ప్రజల జీవితాలు నిరంతర పీడనలో ఉండేవి. కానీ ఆదివారం చోటు చేసుకున్న ఘటన కొత్త చరిత్ర రాశింది. కాంకేర్, నారాయణ్‌పూర్ జిల్లాల నుంచి 71 మంది నక్సలైట్లు, వీరిలో కీలక నేతలు, డివిజన్ కమిటీ సభ్యులు, 13 మంది మహిళలు కూడా ఉన్నారు, ప్రభుత్వ పునరావాస పథకాన్ని అంగీకరించి ఆయుధాలతో లొంగిపోయారు. వీరిలో మాలోజుల వేణుగోపాల్ అలియాస్ సోను సహా 61 మంది మావోయిస్టులు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ముందు లొంగి తమ తుపాకులను సమర్పించడం, అలాగే తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న 208 మంది సహచరులతో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయి ముందు లొంగిన ఘటనలతో కలిపి చూస్తే, ఈ లొంగుబాటు ఒక స్థిరత్వం మార్పు సూచిక. బస్తర్ అడవుల నుంచి పెద్ద ఎత్తున నాయకులు లొంగిపోవడం, మావోయిస్టుల క్రమాన్ని తిరగరాసిన ఘట్టం.ప్రత్యేకంగా, మహిళామావోయిస్టుల 13 మంది సమర్పణ, సంఘటన విశ్లేషణలో కీలక అంశం. గడిచిన పదేళ్లుగా అడవుల్లో హింస, త్యాగం, భయంతో జీవించిన మహిళలు ఇప్పుడు పునరావాస పథకాల ద్వారా విద్య, ఉపాధి, గృహ అవకాశాలను స్వీకరించి సమాజంలో విలీనం అవుతున్నారు. ఇది మావోయిజం శక్తి క్రమంగా తగ్గుతున్నదని, హింసా సిద్ధాంతం క్రమంగా ప్రజాస్రవంతికి మలుపు తిరుగుతున్నదనిసూచిస్తుంది.మావోయిజం క్రమంగా కరుగుతూ, హింసా అరణ్యాలు ప్రజల కోసం వెలిగే ఆశా దీపాలుగా మారుతున్నాయి.ఈ లొంగుబాటు బస్తర్ భూమికి మాత్రమే కాక, సమగ్ర శాంతి, అభివృద్ధి కోసం చరిత్రలో ఒక మైలురాయిలిలి లొంగిపోయిన వారిలో కీలక మావో నాయకులు, విభాగాల కమిటీ సభ్యులు ప్రాంతీయ కమిటీ సభ్యులు వంటి ముఖ్య



నాయకులు ఉండడం ఉద్యమ ఆర్థిక, సామాజిక వ్యవస్థలపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, గతంలో నక్సలైట్ల లొంగుబాట్లు సాధారణంగా ఉన్నా, ఈసారి 71 మంది ఒకేసారి ప్రభుత్వానికి అప్పగించుకోవడం, అడవుల్లో మావో ఉద్యమం యొక్క స్థిరత్వాన్ని మార్చివేసినట్టుగా భావించాలి. వీరు సమర్పించిన 18 ఆయుధాలు, గతంలో హింసకు చిహ్నాలుగా నిలిచినవి, ఇప్పుడు ప్రభుత్వ పునరావాస కార్యక్రమం ద్వారా శాంతి సాధనాలుగా మారనున్నాయి.

### చారిత్రక ధోరణిలో మావో ఉద్యమం వెనుకబాటు

ఈ లొంగుబాటును కేవలం తాత్కాలికంగా కాకుండా, గతంలో జరిగిన ముఖ్య సంఘటనల కొనసాగింపుగా చూడాలి. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ముందు మాలోజుల వేణుగోపాల్ అలియాస్ 'సోను' సహా 61 మంది మావోయిస్టులు లొంగడం, అలాగే ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి ముందు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న 208 మంది సహచరులతో లొంగిన ఘట్టాలు బస్తర్‌లో మావో ఉద్యమ ప్రభావం వేగంగా తగ్గుతోందని ధ్రువీకరిస్తున్నాయి.

### మానసిక మార్పుకు నిదర్శనం..

లొంగిపోయిన వారిలో 13 మంది నక్సల్ స్త్రీలు ఉండటం మరింత లోతైన పరిశీలనకు అవకాశం కల్పిస్తుంది. పదేళ్లుగా అడవుల్లో జీవనం, హింసాత్మక వ్యూహాలు, వ్యక్తిగత త్యాగాల మధ్య ఎదిగిన స్త్రీలు ఈ లొంగుబాటులో పాల్గొనడం, మావో ఉద్యమం పట్ల వారి ఉత్సాహం క్రమంగా తగ్గుతోందని సూచిస్తుంది. గతంలో యుద్ధ రీతిలో కీలక పాత్ర పోషించిన మహిళా నక్సలైట్లు, ఇప్పుడు ప్రభుత్వ పునరావాస పథకాలు, విద్య, ఉద్యోగ అవకాశాలు, గృహ సౌకర్యాలను స్వీకరించి సమాజంలో కలవాలని కోరుకోవడం, మావో ఉద్యమ పతనాన్ని గణనీయంగా స్పష్టం చేస్తోంది.

### శాంతి దిశగా ప్రయాణం..

నక్సలైట్ల మానసిక స్థితిపై ప్రభుత్వ పునరావాస పథకాలు, గ్రామ అభివృద్ధి, పోలీసులు-ప్రజల అనుసంధానం, విద్య, ఉద్యోగ అవకాశాలు సానుకూల ప్రభావం చూపుతున్నాయి. పోలీసు ఉన్నతాధికారి సుందర్‌రాజ్ ప్రకటన ప్రకారం, ప్రతి లొంగుబాటు "పశ్చాత్తాపం" కాగా, ప్రతి పునరావాసం "కొత్త ఆశ"కు సూచిక. ఈ సామూహిక లొంగుబాటుతో బస్తర్ అడవులు క్రమంగా హింస క్షేత్రం కాకుండా, శాంతి, అభివృద్ధి నిలయాలుగా మారుతున్నాయి. నక్సలైట్ల లొంగుబాట్లు, ముఖ్యంగా స్త్రీల భాగస్వామ్యం, కేవలం సైద్ధాంతిక వైఫల్యం కాదు, సమాజంలో శాంతి సాధనానికి కొత్త మార్పును సూచిస్తున్నాయి. బస్తర్‌లో మావోయిస్టులు వరుస కడుతూ, ప్రభుత్వ పునరావాసానికి, సమాజంలో గౌరవప్రదమైన విలీనం కోసం ఎదురుచూడటం భవిష్యత్తులో బస్తర్ ప్రాంతంలో హింస పూర్తిగా కరిగిపోతుందని, అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు వేస్తుందని స్పష్టం చేస్తోంది.

# మెగా జాబ్ మేళకు విశేష స్పందన

## 60 కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు

**12వేల ఆన్లైన్ 3 వేలకు పైగా ఆఫ్ లైన్ అప్లికేషన్లు..**

**అర్హత కలిగిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత..**



**సత్తుపల్లి,మహా:** స్థానిక రాణి ఫంక్షన్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సింగరేణి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళా 2025 కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.దీనిలో భాగంగా 60 కంపెనీలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించాయి.జాబ్ మేళలో సిఫార్సులకు తావు లేకుండా అర్హత కలిగిన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించేలా పటిష్ట చర్యలు చేపట్టారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాబ్ మేళా కార్యక్రమానికి సుమారు 12వేల ఆన్లైన్ దరఖాస్తులు, మూడు వేలకు పైగా ఆఫ్ లైన్ దరఖాస్తులు వచ్చాయి.వీటిలో విద్యా అర్హత,మార్కుల శాతాన్ని బట్టి ఉద్యోగ నియామకం చేపట్టనున్నట్లు కంపెనీల హెచ్.ఆర్ లు తెలిపారు.జాబ్ మేళా కార్యక్రమానికి హాజరైన నిరుద్యోగ,యువతీ యువకులకు భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. కంపెనీలలో అర్హత సాధించిన వారికి ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి,స్థానిక ఎమ్మెల్యే రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్, సింగరేణి జనరల్ మేనేజర్ షాలెం రాజు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘురామిరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఏ కార్యక్రమం తలపెట్టిన ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని,వేలమంది నిరుద్యోగుల కుటుంబాలలో ఉద్యోగ కల్పన ద్వారా ఆనందం వెలివేరిసెల చేస్తున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ సింగరేణి సహకారంతో 60కి పైగా గుర్తింపు కలిగిన కంపెనీలలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నందుకు సంతోషంగా ఉందని,జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశం వరించని నిరుద్యోగులు నిరుత్సాహపడవద్దని, ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, సింగరేణి సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ అభి తదితరులు పాల్గొన్నారు.





# నాణ్యతా లోపంతో సుందరీకరణ పనులు

## లోపించిన అధికారుల పర్యవేక్షణ

- నేలబారిన విద్యుత్ స్తంభాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు
- మరో మేడి గడ్డ వ్యవహారాన్ని తలపిస్తున్న వైనం
- పనులు పూర్తికాకుండానే పంచాయతీ కి అప్పగించినట్లు సమాచారం
- నాణ్యతా ప్రమాణాలపై క్వాలిటీ కంట్రోల్ అధికారులు దృష్టి సారించాలని డిమాండ్





**దమ్మపేట, మహా:** దమ్మపేట పట్టణ కేంద్రంలో దాదాపుగా ఐదున్నర కోట్ల రూపాయలతో పట్టణ సుందరీకరణ పనులలో భాగంగా రోడ్డు డివైడర్ పనులు చేపట్టారు. మందలపల్లి నుండి దమ్మపేట చివరి వరకు సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేస్తున్నారు. ఆనాడు అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పనులు ప్రారంభించారు. ఆదిలోనే హంసపాదు లా మందలపల్లి వద్ద నిర్మించిన డివైడర్ పనులలో కొంత మేరకు నాణ్యతా ప్రమాణాలు కరువయ్యాయని అక్కడి యువత అడ్డు కోవడంతో కొద్ది రోజులు పనులు నిలిచిపో యాయి. ఆ తర్వాత మళ్ళీ ప్రారంభించిన డివైడర్ పనులను పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. ఒకటి రెండు సార్లు నేటి శాసన సభ్యులు జారె ఆదినారాయణ అడపా దడపా రెండుసార్లు పర్యవేక్షణ చేశారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అంతే అటుపిమ్మట ఈ డివైడర్ పనుల గురించి చర్చించే వారే కరువయ్యారు. ఇదే అదనుగా భావించిన కాంట్రాక్టర్లు పనులను చక చక చక్కబెట్టు కునేందు యత్నించారు.డివైడర్ మద్యలో సెంట్రల్ లైటింగ్ పనుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభం చిన్నపాటి వాహనం తాకగానే నేలకొరిగిన పరిస్థితితో నాణ్యతా ప్రమాణాలలోని డొల్లతనం బయల్పడింది.

**మహా ఎఫెక్ట్**

### మహా కధనానికి స్పందన

పట్టణ సుందరీకరణ పనులలో ఆదిలోనే హంసపాదు అనే వార్తా కథనం మహా పత్రికలో శుక్రవారం ప్రచురితం కావడంతో బిఆర్ఎస్ నాయకులు స్పందించారు. నేలకొరిగిన విద్యుత్ స్థంబాన్ని స్వయంగా పరిశీలించారు. అతి తక్కువ లోతులోనే దిమ్మెను నిర్మించి ,కనీసం భూమి ఉపరితలం నుడి లోనికి రెండు అడుగులు కూడా కాంక్రీటు వేయకుండా నే విద్యుత్ దిమ్మెను నిర్మించడం పై అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సైడ్ డివైడర్ నిర్మాణ పనుల్లో కూడా వైఫల్యం ఉందని ,నాణ్యమైన ఇసుక ,కంకర ,సిమెంట్ వాడటం లేదని ఆరోపించారు. పనులు పూర్తికాకుండానే పంచాయతీ కి అప్పగించినట్లు సమాచారం ఉంది. ఇప్పటికే డివైడర్ పనులను ఏ కాంట్రాక్టర్ చేస్తున్నారో,దీనికి పూర్తి స్థాయిలో భాద్యులెవరనే విషయం అధికారులే బహిర్గతం చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. డివైడర్ కి ఒకరు ,విద్యుత్ కి ఒకరు ,సెంట్రల్ దిమ్మెలకు ఒకరంటూ తప్పడు సమాచారం ఇస్తూ పనుల గురించి పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా విద్యుత్ దిమ్మె విరిగి పడి ప్రజలలో అభద్రతా భావాన్ని పెంపొందించడంతో ఇందుకోసం బాద్యులెవరనే ప్రశ్న లు మిగిలి పోయాయి. మరలా డివైడర్ పనులను పంచాయతీ కి అప్పగించినట్లు ప్రచారం జరుగుతుండటంతో పనులపై క్లారిటీ వచ్చే అవకాశం సన్నగిల్లినట్టు తెలుస్తుంది. ఏది ఏమైనా ఈ నిర్మాణ పనులపై క్వాలిటీ కంట్రోల్ అధికారుల చేత ప్రజా సమక్షంలో పరిశీలన జరిపించాలని ప్రజలు కోరుతున్నారు.

# సంక్షేమ హాస్టల్ సమస్యల పరిష్కరించాలి: పీడీఎస్ యూ

**కారేపల్లి, మహా:** ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్యు నాయకులు సంజయ్ డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి మోడల్ స్కూల్ హాస్టల్ను పిడిఎస్యు బృందం సందర్శించింది. వసతి గృహంలో విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో సరైన వస్తువు లేక విద్యార్థి ఇబ్బందులు పడుతున్నారన్నారు. డేట్ బిల్లులు పడక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటుదన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న హాస్టల్స్ లో సమయపాలన పాటించని వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు. లోకేష్, జీవన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
27-10-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మంలో మోడల్ మిర్చి మార్కెట్

- 155 కోట్ల రూపాయలతో నిర్మాణం
- రైతుల పంట విక్రయానికి ఆధునిక వసతులు
- రెండు లక్షల బస్తాల సామర్థ్యం
- మంత్రి తుమ్మల స్వయంగా రూపకల్పన





**ఖమ్మం బ్యూరో, మహా:** ఖమ్మం మిర్చి మార్కెట్ ఇప్పుడు యావత్ తెలంగాణకు ఒక మోడల్ మార్కెట్‌గా నిలవబోతోంది. 1937లో వ్యవసాయ మార్కెట్ ప్రారంభం అయినప్పటి నుండి రైతులకోసం పంటల క్రయ%-%విక్రయ కేంద్రంగా నిలిచిన ఖమ్మం, 1967లో ప్రత్యేక మిర్చి మార్కెట్ ఏర్పాటుతో పండుగల వాతావరణంలో మారింది. అయితే, 2017లో మిర్చి బస్తాల సంఖ్య మార్కెట్ సామర్థ్యాన్ని మించగానే, రైతుల ఆగ్రహం, సమస్యల తీరూ, మార్కెట్‌లో అవస్థలు స్పష్టమయ్యాయి. ఆ పరిస్థితులను దృష్టిలో ఉంచి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల ఆత్మ గౌరవాన్ని పరిరక్షించేలా, ఆధునిక సౌకర్యాలతో, రెండు లక్షల బస్తాల సామర్థ్యంతో కొత్త మిర్చి మార్కెట్ రూపకల్పన చేశారు.రైతులు ఎండలో, వానలో కష్టపడి పండించిన మిర్చి బస్తాలను సౌకర్యవంతంగా నిల్వ చేసి, ఆత్మ గౌరవంతో విక్రయించేందుకు ఈ మార్కెట్ పూర్తి స్థాయిలో సిద్ధమవుతోంది. విశ్రాంతి భవనం, హైజీనిక్ టాయిలెట్లు, మీటింగ్ హాల్స్, షెడ్లలో సౌకర్యం మొత్తం రైతుల అవసరాలు, పల్లె రైతుల కష్టాల్ని గౌరవిస్తూ రూపకల్పన చేయబడ్డాయి. ఖమ్మం మిర్చి మార్కెట్ ఇప్పుడు రైతుల కోసం కేవలం మార్కెట్ కేం కాకుండా, ఆధునిక వ్యవసాయ మోడల్ కేంద్రంగా మారిపోతుంది. ఖమ్మం మిర్చి మార్కెట్, యావత్ తెలంగాణకు ఒక మోడల్ మార్కెట్‌గా రూపుదిద్దుకుంటోంది. 1937లో ప్రారంభమైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ అన్ని రకాల పంటల క్రయవిక్రయాలకు కేంద్రంగా మారింది. 1967లో ప్రత్యేకంగా మిర్చి మార్కెట్ ఏర్పాటు చేయబడటంతో, ఉమ్మడి ఖమ్మా జిల్లా వ్యాప్తంగా పండుతున్న మిర్చి బస్తాల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ, మార్కెట్ సామర్థ్యం 80,000 బస్తాల వద్ద తగలకుండా 2017లో రైతుల ఆగ్రహానికి దారి తీసింది. కొన్ని సందర్భాల్లో రైతులు సామర్థ్యం మించిపోయిన మిర్చి బస్తాల కారణంగా మార్కెట్‌ను ధ్వంసం చేశారు. రైతుల ఆత్మ గౌరవాన్ని కాపాడుతూ, వారి పంట విక్రయాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా కొత్త మిర్చి మార్కెట్ రూపకల్పనలో ముందుండగా, వ్యవసాయ శాఖకు చెందిన ఇంజనీరింగ్ నిపుణులు, రైతు సంఘాలు, ట్రేడర్లు చర్చల ద్వారా మోడల్ మార్కెట్ ప్లాన్ రూపొందించారు. రెండు లక్షల బస్తాల సామర్థ్యంతో నిర్మాణం జరుగుతున్న ఈ కొత్త మిర్చి మార్కెట్‌లో రైతులకు సరైన స్థలాలు, సౌకర్యవంతమైన విశ్రాంతి భవనం, హైజీనిక్ టాయిలెట్లు, ఆర్వో వాటర్ ప్లాంట్లు, టిఫిన్ భోజనాల కోసం ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయబడ్డాయి. 15 ఎకరాల విస్తీర్ణంలో 6 ట్రాన్సాక్షన్ షెడ్లు, ప్రీ ఇంజినీరింగ్ బిల్డింగ్ టెక్నాలజీ ద్వారా నిర్మాణం జరుగుతోంది. షెడ్ల పొడవు 121 మీటర్లు, వెడల్పు 27 మీటర్లు, రెండు అంతస్తుల మెజనైన్ ఫ్లోర్‌లో ఫస్ట్ ఫ్లోర్‌లో రైతు విశ్రాంతి భవనం, మీటింగ్ హాల్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ మూడు అంతస్తులుగా ఉండి, ట్రేడర్లు, కమీషన్ ఏజెంట్స్ సమావేశాల కోసం ప్రత్యేక స్థలాలు ఏర్పాటయ్యాయి. భవిష్యత్తులో షెడ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడానికి కూడా ముందస్తు రూపకల్పన జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి ఈ మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. మంత్రి తుమ్మల చేత రూపొందించిన ఈ ఆధునిక మార్కెట్ రైతులకు పంట విక్రయంలో సౌకర్యం, ఆత్మ గౌరవాన్ని నింపేలా ఉన్నందున, రైతాంగం దానిపై హర్షం వ్యక్తం చేస్తోంది. ఖమ్మం మిర్చి మార్కెట్ ఇప్పుడు తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ఐకాన్‌గా నిలిచే దిశగా సాగుతోంది. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంట అమ్మి, వారి కష్టాలకు విలువ చెల్లించబడేలా మారినందుకు తుమ్మల మంత్రిత్వం, రేవంత్ రెడ్డి మద్దతు చరిత్రలో నిలిచేలా ఉంటుంది.

## మైనర్ల వాహన సంస్కృతి అరికట్టాలి

**వయసు్స తక్కువ, వేగం ఎక్కువ - ప్రజల్లో భయాందోళన**

- నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే మైనర్లపై కఠిన చర్యలు
- తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి: ఎస్సై యయాతిరాజు




**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట మండల వ్యాప్తంగా మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడపడం రోజురోజుకూ పెరుగుతోంది. తల్లిదండ్రుల అజాగ్రత్త కారణంగా చిన్నారులు మోటార్‌సైకిళ్లను నిర్లక్ష్యంగా నడుపుతూ రహదారులపై అల్లరి చేస్తున్నారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల వారికి మాత్రమే కాకుండా, ఎదుటివారికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కొంతమంది మైనర్లు విన్యాసాలు చేస్తూ వాహనాలు నడపడం, సైలెన్సర్ తీసివేసి శబ్దం చేయడం, మొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. దీనివల్ల ప్రజల్లో భయం నెలకొంది.

### ఉపేక్షించేది లేదు: ఎస్సై యయాతిరాజు



మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నట్లు అశ్వారావుపేట ఎస్సై యయాతిరాజు తెలిపారు. మొదటిసారి మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అదే తప్పు మళ్లీ జరిగితే రూ.5 వేల జరిమానా విధించబడుతుందని, మూడవసారి కూడా ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. అదే విధంగా ప్రమాదాలకు కారణమైన సందర్భాల్లో వాహన యజమానులు, తల్లిదండ్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని పేర్కొన్నారు. ఎస్సై యయాతిరాజు వివరించారు ు సాధారణంగా 18 ఏళ్లలోపు వయస్సు ఉన్న మైనర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండదు. కాబట్టి లైసెన్స్ రద్దు చర్యలు మైనర్లపై కాకుండా, వాహనాన్ని ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమానులపై అమలవుతాయి. అలాగే నకిలీ లైసెన్సులు ఉన్నట్లు గుర్తించిన సందర్భాల్లో అవి రద్దు చేసి సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి అని చెప్పారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడటం, సైలెన్సర్ తీసి విన్యాసాలు చేయడం వంటి చర్యలు చట్టప్రకారం శిక్షార్హమని ఆయన స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే ముందు వారి వయస్సు, పరిణతి, డ్రైవింగ్ సామర్థ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. రహదారి ప్రమాదాలను అరికట్టి ప్రజల భద్రతను కాపాడడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఈ ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై యయాతిరాజు విజ్ఞప్తి చేశారు.



# ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతం

## 176 మందికి వైద్య పరీక్షలు

**నేలకొండపల్లి, మహా:** నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్, భక్త రామదాసు సర్వీసు సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సియాన్ క్యాన్సర్ క్లినిక్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన 176 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పాప్ స్మియర్, మామోగ్రఫి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. వైద్య సేవలు పొందిన వారిలో 68 మంది పురుషులు, 108 మంది మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా వైద్య సేవలు అందించిన డాక్టర్ రాఘవేంద్ర రెడ్డి రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ శ్యామ్ మాట్లాడుతూ నేటి ఆధునిక జీవన విధానంలో భాగంగా ప్రజలు పలు రకాల ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులకు గురవుతున్నారన్నారు. గుట్కాలు, పాన్ పరాగులు, గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మంచి ఆహారపు అలవాట్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, వేపుడు కూరలు, పదార్థాలకు దూరంగా ఉండాలని, సొంత ఇంటి ఆహార పదార్థాలు మాత్రమే తినాలని సూచించారు.
క్రమశిక్షణాయుతమైన జీవితం గడపాలని, నిత్యం శారీరిక శ్రమ చేయాలని, వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో టెక్నీషియన్ గడ్డం దయాకర్, కిరణ్ సింగ్ సాయి కిరణ్ కే సుజాత ఈగ అనిల్ కుమార్, వసుంధర ఒకేషనల్ కాలేజీ విద్యార్థులు వైద్య సేవలకు సహకారం అందించారు. బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్.కె తానిషా, బీపీ చెక్అప్ చేసి వైద్య సేవలకు సహకరించారు. ఈ వైద్య శిబిరంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ కార్యదర్శి కె.వి.రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ చెరువు నరసింహారావు, మందడపు నారాయణరావు, కొంగర నారాయణరావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, ఎస్ కే జమాల్ పాషా, భూక్య కృష్ణ మంకెనపల్లి నరసింహారావు, కోదండ రామారావు, ఎస్.కె అబ్దుల్, ఎస్ మల్లికార్జునరావు, కొత్త సోమశేఖర్, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ కార్యదర్శి గెల్లా వెంకటరమణ గుప్తా, కోశాధికారి దండా రవీందర్, పచ్చ తిరుపతయ్య, వి నారాయణరావు, ఆర్ రమేష్, వై సైదయ్య, వై లెనిన్, ఎస్.కె కాశీం, లింగస్వామి లక్ష్మయ్య, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైక్‌లు ఢీ

## ముగ్గురి పరిస్థితి విషమం, ఒకరికి తీవ్ర గాయాలు

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలంలోని దాస్ తండా సమీపంలో ఎదురెదురుగా రెండు బైక్ లు ఢీకొన్నాయి. గ్రామస్తులు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని మంగళ్ తండా నుంచి వస్తున్నా ద్విచక్ర వాహనం టేకులపల్లి నుంచి బోడు వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొట్టడంతో ముగ్గురి పరిస్థితి విషమం.. ఒకరికి గాయలయ్యాయి. ముగ్గురు రాంపురం చెందిన వ్యక్తులు కేలోత్ లచ్చిరాం, సక్రు, కేలోత్ నరసింహ, మరొకరి వివరాలు తెలియాల్సి ఉంది. గాయలైన వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. టేకులపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.







# ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ డెవలపర్స్ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని విగ్రహావిష్కరణ

**తిరుమలాయపాలెం,మహా:** మండలం పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో ఆదివారం ఇన్ఫ్రా కన్స్ట్రక్షన్ అండ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాల ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ బుద్ధిని బొదనలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన చూపిన అహింసా మార్గం సత్యం శాంతి సూత్రాలు మనిషికి నిజమైన మానవత మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఇలాంటి ప్రతీక విగ్రహాలు ప్రతిష్టించడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. విగ్రహవిష్కరణ అనంతరం బుద్ధుని జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు సత్సంగం నిర్వహించారు. శాంతి సమత మానవత సందేశాలతో పిండిప్రోలు గ్రామం బుద్ధుని బోధనలు మళ్ళీ ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ ఇన్ఫ్రా శ్రీనివాస్ బోగా గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చందాల పేరు దందా...?

**నేలకొండపల్లి, మహా:** చందాల పేరుతో కొంత మంది యువకులు దందా కు పాల్పడుతుండగా...గ్రామస్తులు పోలీసులకు అప్పగించిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామంలో తల్లాడ ప్రాంతంగా చెప్పుకున్న నలుగురు యువకులు ఆదివారం చందాలు వసూళ్లకు పాల్పడ్డారు. ఒక ఇంటి వద్ద దేవాలయం వార్షికోత్సవం అని...మరో చోట అన్నదానం... ఇంకో చోట నూతనంగా దేవాలయం నిర్మిస్తున్నామని ఇలా... ఇంటికో విధంగా చెప్పుతూ చందాలు వసూలు చేస్తున్నారు. కానీ ఎవరికి రశీదులు కూడ ఇవ్వటం లేదు. అంతే కాకుండా రూ.500 ఇచ్చిన వారి పేరున రూ.5. వేలు ఇచ్చారని...వ్రాసుకుని చూపిస్తూ ఇతరులను బలవంతంగా వసూళ్ల కు దిగారు. చాలా ఇళ్ల కు వెళ్లి కొంత మేరకు చందాలను వసూలు చేశారు. కాగా వీరి వ్యవహారం పై అనుమానం వ్యక్తం చేసిన గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం వద్ద నిలదీశారు. వారి సమాధానం సందేహంగా ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. ఈ లోగా నలుగురు లో ఒకరు పరారైయ్యారు. ముగ్గురు ను స్థానిక పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# రక్తదాన శిభిరంను విజయవంతం చేయండి

**నేలకొండపల్లి, మహా:** పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ నెల 31 న నిర్వహించనున్న రక్తదాన శిబిరం ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ యండీ. ఖాసిం కోరారు. మండలం లోని కోరట్లగూడెం లో



ఆదివారం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...అమరువీరులైన పోలీసులను స్మరించుకుంటూ చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని సూచించారు. తలసేమియా వ్యాధిగ్రస్తులతో పాటు వివిధ వ్యాధులతో భాదపడే వారికి రక్తం చాలా అవసరం అన్నారు. రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలని సూచించారు. యువత చెడు అలవాట్ల కు దూరంగా ఉండాలని సూచించారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలో పాల్గొని ఆదర్శంగా నిలవాలని సూచించారు. రక్తదాన శిభిరం పాల్గొని సామాజిక బాధ్యత ను నెరవేర్చాలని సూచించారు. ప్రతీ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బచ్చలకూరి నాగరాజు, పాషా, సైదా తదితరులు పాల్గొన్నారు.